www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 15 అక్టోబర్ 2023

కౌశల్-2023 సైన్స్ క్విజ్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కాకినాడ

కౌశల్-2023 సైన్స్ క్విజ్‌ను జయప్రదం చేయాలని ఆర్‌జెడి జి.నాగమణి విజ్ఞప్తి చేశారు. శనివారం తన కార్యాలయంలో క్విజ్ పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి, సైన్స్ పట్ల మక్కువ పెరగడానికి ఈ కౌశల్ 2023 పోటీలు ఉపయోగపడతాయన్నారు. కాకినాడ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఈ పోటీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కౌశల్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 8, 9, 10 తరగతుల విద్యార్థులతో క్విజ్ టీమ్ ఏర్పడాలని, ఇది కేవలం ప్రభుత్వ రంగ పాఠశాలల విద్యార్థులకు మాత్రమేనన్నారు. కోఆర్డినేటర్లు నవంబర్ 5లోపు విద్యార్థుల పేర్లను www.bvmap.orgలో నమోదు చేసుకోవాలన్నారు.

దళితులకు ఆఖరి మజిలీ అవస్థే

- శ్మశానాలకు జాగా కరువు
- రోడ్ల పక్కన, చెరువు గట్లే గతి
- పట్టించుకోని యంత్రాంగం

జగ్గంపేట మండలం రామవరంలో పొలాల మధ్య మృతదేహాన్ని తీసుకుని వెళుతున్న దళితులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

నిత్యం అన్నిచోట్లా వివక్షకు గురవుతున్న దళితులకు ఆఖరి మజిలీ కోసం కూడా అవస్థలు తప్పడం లేదు. కేటాయించిన శ్మశాన వాటికలను సైతం ఆక్రమించుకుంటున్నారు. రెవెన్యూ రికార్డుల్లో స్థలాలున్నా క్షేత్రస్థాయిలో మాత్రం కన్పించడం లేదు. ప్రశ్నిస్తే దళితులపై దాడులకు దిగుతున్న ఉదంతాలున్నాయి. అధికారులకు పిర్యాదులు చేస్తున్నా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళుతున్నా పట్టించుకోవడం లేదు. దీంతో చేసేదేమీ లేక దళితులు మృతదేహాలను రోడ్ల పక్కన, చెరువు గట్లపైనా ఖననం చేస్తున్న దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఈ నెల 15న కాకినాడ సూర్య కళామందిరంలో సిపిఎం ఆధ్వర్యాన నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి దళిత సదస్సులో ఈ సమస్యలపై చర్చించనున్నారు. జగ్గంపేట మండలం రామవరంలో కొత్త ఎస్‌సి కాలనీ ఏర్పడి 60 ఏళ్లు పూర్తవుతున్నా నేటికీ శ్మశాన వాటికకు దారి లేకపోవడంతో దళితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అవస్థలు పడుతూ వరి పొలాల మధ్య నుంచి మతదేహాలను తరలించాల్సి వస్తుంది. అనేకసార్లు అధికారులు, గ్రామ పెద్దలకు సమస్యను తెలియజేసినా పట్టించుకోవడం లేదు. మోకాలి లోతులో నుంచి వెళ్లాలంటే అనేక కష్టాలు పడాల్సి వస్తుందని దళితులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు సమస్యను పరిష్కరించాలని గ్రామానికి చెందిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు జుత్తుక నాగేశ్వరరావు కోరుతున్నారు. తాళ్లరేవు మండలం పటవల పంచాయతీ పరిధిలోని కొత్తూరు, రాఘవేంద్రపురం దళితుల స్మశాన స్థలం అనేకేళ్లు గా ఆక్రమణకు గురై ఉంది. ఉన్న కొద్ది స్థలానికి సరైన రోడ్డు సౌకర్యం లేక మతదేహాలను తీసుకువెళ్లాలంటే అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు తెలిపారు. దీనిపై స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసి నెల రోజులు కావస్తున్నా నేటికీ సమస్య పరిష్కారం కాలేదని చెబుతున్నారు. పటవల మెయిన్ గ్రామంలో దళితుల స్మశానంకు సరైన రోడ్డు, షెల్టర్ లేకపోవడంతో వర్షం కురిస్తే స్మశానం మొత్తం మునిగిపోతుంది. కోరింగ గ్రామపంచాయతీ కొత్త కోరింగలో దళితులు స్మశానం లోతట్టు ప్రాంతంలో ఉండడంతో మతదేహాలను పూడ్చడానికి నానా అవస్థలు పడుతున్నారు. గాడిమొగ పంచాయతీ బాబానగర్ దళితులకు గత 30 ఏళ్లుగా స్మశాన స్థలం లేక రోడ్డు పక్కనే పూడ్చుతున్నారు. దీంతో ఆగ్రహించిన స్థానికులు మృతదేహంతో రాస్తారోకో చేయగా తహశీల్దారు ఇటీవలే స్థలం చూపించారు. అయితే అధికారికంగా నేటికీ అప్పగించలేదు. దీంతో అక్కడ ఉన్న ఒక మెజారిటీ సామాజిక వర్గం దళితులను బెదిరిస్తూ దళిత కాలనీకి వచ్చే తాగునీటిని నిలుపుదల చేస్తున్నారు. జార్జిపేట ఎంఎల్‌కె నగర్ దళితులకు శ్మశాన స్థలం లేక దూరంగా ఉన్న నీలపల్లి తీసుకు వెళుతున్నారు. కాజులూరు మండలం కుయ్యేరులో దళితులకు శ్మశానానికి వెళ్లడానికి దారి లేక పక్క రైతు పొలం మీదుగా వెళుతున్నారు. కొంతకాలంగా ఆ పొలం రైతు అభ్యంతరం చెప్పడంతో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినా నేటికీ సమస్య పరిష్కారం కాలేదు. కరప మండలం గొర్రిపూడిలో స్మశానానికి స్థలం లేక మురుగు కాలువ పక్కనే శవాలను పూడ్చి పెడుతున్నారు. నీటి ప్రవాహం ఎక్కువై ఆ ఉన్న కొద్ది భూమి కూడా కొట్టుకుపోయింది. దీనిపై స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఫిర్యాదు చేసి రెండు నెలలు కావస్తున్న ఇప్పటికీ అధికారులు స్పందించలేదు. పిఠాపురం మండలం పి.తిమ్మాపురం ఎస్‌సి పేటకు స్మశాన స్థలం లేకపోవడంతో కాలువ గట్టునే పూడ్చి పెడుతున్నారు. ఇదే మండలం భోగాపురంలో చాలా తక్కువ స్థలం ఉంది. మృతదేహాలను ఒకదానిపై మరొకటి పూడ్చి పెడుతున్నారు. వరదలు వస్తున్నప్పుడు మృతదేహాలు కొట్టుకుని పోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గజపతిరాజపురం, జములపల్లిలో శ్మశాన స్థలం లేక రోడ్డు పక్కన, ఏలేరు గట్టున పూడ్చుటున్నారు. నర్సింగపురం శ్మశాన స్థలం చిన్నదిగా ఉండగా దానికి మార్గం కూడా లేదు. మంగితుర్తిలో అసలు శ్మశానమే లేక పోవడంతో గత్యంతరం లేక కాలువ గట్టున పూడ్చుతున్నారు. గొల్లప్రోలు మండలం వన్నెపూడి శ్మశానం ఉన్నా దారి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. నగర పంచాయతీ గొల్లప్రోలులో శ్మశానం ఉన్నా ముంపునకు గురవుతోంది. యు.కొత్తపల్లి మండలం నాగులపల్లిలో దళితులకు శ్మశాన వాటికను కేటాయించకపోవడంతో రమణక్కపేట వెళ్లే మార్గంలో ఉన్న ఏటిగట్టు పక్కనే దహనం చేయాల్సి వస్తుంది. ఎండపల్లి శ్మశాన వాటికకు వెళ్లే మార్గం లేక అనేక ఇబ్బందులు గురవుతున్నారు. శంఖవరం శ్మశాన వాటిక ఆక్రమణకు గురైంది. స్థానిక ఎమ్మెల్యే గ్రామంలోనే నివాసం ఉంటున్నా పట్టించుకోవడం లేదు. రౌతులపూడి మండలం లచ్చిరెడ్డిపాలెం దళిత శ్మశాన వాటిక సమీపంలో డంపింగ్ యార్డ్ ఉండడంతో అధ్వానంగా మారింది. రౌతులపూడి దళిత శ్మశాన వాటిక రహదారి సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్నానాలు చేసేందుకు బోరు లేదు. ములగపూడి శ్మశాన వాటికలో అపరిశుభ్రత ఎక్కువగా ఉంది. ఎస్.అగ్రహారం శ్మశాన వాటిక వెళ్ళేందుకు రహదారి సక్రమంగా లేదు.



పిఠాపురంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

నేడు దళిత సదస్సును జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-పిఠాపురం, తాళ్లరేవు

దళిత సమస్యల పరిష్కారం కోసం ఆదివారం కాకినాడలో నిర్వహిస్తున్న రాష్ట్ర దళిత సదస్సును జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.సింహాచలం పిలుపు ఇచ్చారు. శనివారం పట్టణంలోని స్థానిక జగ్గయ్య చెరువు ఎస్‌సి, ఎస్‌టి కాలనీలో సదస్సు కరపత్రాలను విస్తతంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింహాచలం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా కార్యదర్శి జిఎస్.భాస్కరాచార్యులు, నాయకులు పోశయ్య, పి.సింహాద్రి, ఐ.లోవరాజు పాల్గొన్నారు. తాళ్లరేవులో సిపిఎం మండల కమిటీ కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు సదస్సు విజయవంతానికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుమిల్లి త్రిమూర్తులు, మందనక్క తణుకురాజు, బీర వెంకటేశ్వరరావు, కమిడి ఈశ్వరీబాయి, చల్లా సంతోష్ కుమార్, అత్తిలి బాబూరావు, గుత్తుల మల్లేశ్వరరావు, పి.రమేష్, వడ్డి ఏడుకొండలు, విప్పర్తి శ్రీనివాసరావు, పులుపకూర గోపాలకృష్ణ పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కాకినాడ

అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్

పన్నుల వసూళ్లపై ప్రత్యేక దష్టి సారించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు అధికారులను ఆదేశించారు. స్థానిక స్మార్ట్ సిటీ కార్యాలయంలో యూజర్ ఛార్జీలు, ఆస్తి పన్నులు, నీటి మీటర్ల బకాయిలపై శనివారం కమిషనర్ అధికారులతో సమీక్షించారు. డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ పరిధిలో నీటి మీటర్ల బకాయిలకు సంబంధించి రూ.నాలుగు కోట్ల వరకు వసూలు కావాల్సి ఉందన్నారు. బకాయిదారులకు ఇప్పటికే నోటీసులు ఇచ్చామని, స్పందించిన వారి కుళాయి కనెక్షన్లను కట్ చేయాలని ఆదేశించారు. నీటి మీటర్ల బకాయిల వసూళ్ల కోసం నెల రోజులపాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. ఆస్తి పన్నుకు సంబంధించి రూ.20 కోట్లు వసూలు కావలసి ఉందన్నారు. ఈ సమావేశంలో అధికారులు చెక్కా రమణ, ఎంఎస్.నిర్మల, జిలానీ, రాంబాబు, డిఇ సుబ్బారావు, పాల్గొన్నారు.

ట్రస్ట్ హాస్పిటల్‌కు టైమ్స్ బెస్ట్ బిజినెస్ అవార్డు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

అవార్డును ప్రదర్శిస్తున్న ఆసుపత్రి యాజమాన్యం

అత్యంత ప్రతిష్టాత్మకమైన టైమ్స్ బెస్ట్ బిజినెస్ అవార్డు-2023 తమ హాస్పటల్‌కు రావడం చాలా ఆనందకరమని ట్రస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ వై.కల్యాణ్ చక్రవర్తి తెలిపారు. అవార్డు పొందిన నేపథ్యంలో శనివారం హాస్పటల్ ఆవరణలో యాజమాన్యం, వైద్య బృందం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. టైమ్స్ సంస్థ గత నెల 29న విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రియా శరణ్, మెహ్రీన్ కౌర్ ఫిర్జాదా ద్వారా అవార్డును తాను అందుకున్నట్టు చెప్పారు. ఈ అవార్డు తమ వైద్య బృందం, నర్సింగ్, ఆసుపత్రి సిబ్బంది సమైక్య కృషితో సాధించిన విజయం అన్నారు. ఈ అవార్డు ఆసుపత్రిలో ఆరోగ్య ప్రమాణాలు పెంపొందిచడంలో తమ నిరంతర అంకితభావానికి, గణనీయమైన కృషికి అద్దం పడుతోందన్నారు. హాస్పటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు డాక్టర్ ఎస్‌సిహెచ్‌ఎస్.రామకృష్ణ, డైరెక్టర్లు డాక్టర్ ఆర్.శ్రీనివాస మూర్తి, డాక్టర్ బి.సురేంద్రనాథ్, డాక్టర్ డివిఎస్.సోమయాజులు, డాక్టర్ సాన ప్రవీణ్, డాక్టర్ ఎం.ఫణి రమణ భూషణ్, డాక్టర్ యు.రామకృష్ణ, డాక్టర్ ఎన్.ఉమ, డాక్టర్ యు.కిషోర్, డాక్టర్ పివి.నిశాంత్, డాక్టర్ సూర్య ప్రకాష్ నాయుడు, డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్స్ దీప్, డాక్టర్ వి.రజని, డాక్టర్ స్వాతి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలకు 'చేయూత' ఆదర్శం

ప్రజాశక్తి-కాకినాడ

ఉత్తర్వులను అందజేస్తున్న శేషారెడ్డి, ఎంఎల్‌సి పద్మశ్రీ

స్వచ్ఛంద సంస్థలకు చేయూత సంస్థ ఆదర్శమని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ పేర్కొన్నారు. శనివారం కాకినాడ సూర్యకళామందిరంలో చేయూత సంస్థ సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడాతూ స్వచ్ఛంద సంస్థలకు చేయూత సంస్థ ఆదర్శమని, సామాజిక సేవలో సంస్థ నెంబర్ వన్ అని తెలిపారు. చేయూత సంస్థ ద్వారా 52 మంది నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులు నిమిత్తం ఆర్థికంగా సహాయం అందించినట్టు చెప్పారు. ప్రతినెలా వృద్ధాశ్రమాలకు కిరాణా సామాగ్రి అందిస్తున్నట్టు చెప్పారు. 888 రోజులు 2 లక్షల 66 వేల మందికి పేదలకు ఉచితంగా ఆహార పంపిణీ చేసినట్టు చెప్పారు. తొలుత చేయూత స్వచ్ఛంద సేవా సంస్థకు కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి సిఎస్‌ఆర్ నిధులను ఇవ్వాల్సిందిగా వచ్చిన ఉత్తర్వులను ఎంఎల్‌సి పద్మశ్రీ, శేషారెడ్డి సంస్థ సభ్యులకు అందజేశారు. ఈ సమావేశంలో రాగిరెడ్డి చంద్రకళ దీప్తి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

చివరకు మనమెక్కిన చెట్టును మనమే నరుక్కున్నట్టుంది సార్..!!

రద్దయిన రైళ్లను కొనసాగించాలి

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

రైల్వేశాఖ రద్దు చేసిన విజయవాడ-విశాఖపట్టణం పాసింజర్ రైలును, గతంలో పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతగానో అందుబాటులో ఉన్న సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ప్రయాణికుల సౌకర్యార్థం తిరిగి నడపాలని, మానవ హక్కుల సంఘం ఆధ్వర్యాన రైల్వే డిఆర్‌ఎంకు శనివారం వినతిపత్రం ఇచ్చారు. నూతలపాటి అప్పలకొండ, ఎస్.రెహమాన్, కుంచే మాట్లాడుతూ సామర్లకోట రైల్వే స్టేషన్ నుండి కాకినాడ వెళ్లేందుకు, విశాఖపట్టణం, విజయవాడ పట్టణాలకు వెళ్లేందుకు ఈ స్టేషనుకు అనుకుని 12 మండలాల ప్రజలు ఉన్నారన్నారు. అలాంటి స్టేషన్లో సామాన్య ప్రజలు ఖరీదైన రైళ్లుఎక్కి ప్రయాణం చేయలేని పరిస్థితులున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో సామర్లకోట స్టేషన్ నుండి విశాఖపట్నం వెళ్ళటానికి రాజమండ్రి-విశాఖపట్నం పాసింజర్ రైలును, సామాన్య ప్రజలు ఉపయోగించుకునే సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలును పునరుద్ధరించాలని, సామర్లకోట రైల్వే స్టేషన్‌లో రెండో కాలిబాట వంతెన నిర్మించాలని, ఎక్స్‌వేటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై గతంలో రైల్వే జిఎంకు వినతిపత్రం అందించినట్లు వారు చెప్పారు. స్థానిక స్టేషన్లో ప్రయాణికులు, వద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నందున రెండో కాలిబాట వంతెన ఏర్పాటు చేసి వద్ధులకు వికలాంగులకు ప్రయాణికులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా ఎక్సవేటర్ ఏర్పాటు చేయాలని వారు కోరారు.

నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నుంచి ఈ నెల 23 వరకూ బాలా త్రిపుర సుందరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ ఇఒ డి.నాగమల్లేశ్వరరావు వెల్లడించారు. ముఖ్య అతిథులుగా కాకినాడ ఎంపీ వంగా గీత, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు తదితరులు హాజరుకానున్నట్లు చెప్పారు.

'ప్రతిభ'లో ఘనంగా దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

సామర్లకోట ప్రతిభ విద్యానికేతన్ పాఠశాలలో దసరా ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్ ఎస్‌వివిజి.ప్రకాష్, సెక్రటరీ సుధారాణి ప్రకాష్ పాల్గొన్నారు. డైరెక్టర్ ప్రకాశ్ మాట్లాడుతూ సాంప్రదాయ పండగలను పాఠశాలల్లో నిర్వహించడం ద్వారా పిల్లలో సంస్కృతీ సంప్రదాయాలను పెంపొందించవచ్చన్నారు. ప్రిన్సిపల్ సునీత, వైస్ ప్రిన్సిపల్ గౌరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తలిదండ్రులు పాల్గొన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

సామర్లకోట పట్టణంలో ఈ నెల 15వ తేదీ ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు స్థానిక శాంతి బ్యాంకర్స్ అధినేతలు సుమిత్ కుమార్, అమిత్ కుమార్ జైన్ చెప్పారు. శనివారం వారు మాట్లాడుతూ ఆయన తండ్రి భవర్ లాల్ డి జైన్ పేరిట నిర్వహిస్తున్న 15వ నేత్ర శిబిరాన్ని స్థానిక పెద్దబజార్‌లోని శ్రీ కన్యక పరమేశ్వరి ఆలయం ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ శిబిరాన్ని కాకినాడ శ్రీకిరణ్ నేత్ర వైద్య విజ్ఞాన కేంద్రం సౌజన్యంతో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే శిబిరంలో సామర్లకోట పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉచితంగా అందించే నేత్ర వైద్య పరీక్షలతో పాటు ఉచిత క్యాటరాక్ట్ ఆపరేషన్లు, ఉచిత మందులు ఉపయోగించు కోవాలన్నారు.

పదికి అదనపు తరగతులు రద్దు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

ఈ నెల 20వ తేదీ వరకు పదోతరగతి విద్యార్థులకు నిర్వహించ తలపెట్టిన అదనపు విద్యా తరగతులను రద్దు చేసినట్టు ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య తెలిపారు. దసరా సెలవుల్లో 20వ తేదీ వరకు పదో తరగతి విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు అదనపు తరగతులు నిర్వహించాలని తలపెట్టగా తాజాగా వాటిని రద్దు చేస్తూ డిఇఒ నుంచి ఆదేశాలు వచ్చినట్టు తెలిపారు. నిబంధనలు మీరి ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులకు ఎలాంటి తరగతులు నిర్వహించినా చర్యలు తప్పవని ఎంఇఒ హెచ్చరించారు.

17 నుంచి సౌత్ జోన్ చెస్ పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రామారావు పేటలోని శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో ఈ నెల 17 నుండి 19 వ తేదీ వరకు మూడు రోజులపాటు సిబిఎస్ఇ సౌత్ జోన్-1 చెస్ పోటీలు నిర్వహిస్తామని శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్ డైరెక్టర్ సిహెచ్.విజయ్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవుల నుంచి సుమారు 1500 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. అండర్-11, అండర్- 14, అండర్-19, మిక్స్‌డ్ గర్ల్స్ క్యాటగిరీల్లో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. 19న జరిగే ముగింపు సభలో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారన్నారు.

టిడిపి ఆధ్వర్యాన పలుచోట్ల బాబుతో నేను

చంద్రబాబుకు మద్దతుగా టిడిపి ఆధ్వర్యాన జిల్లావ్యాప్తంగా పలుచోట్ల శనివారం బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడలో..

కాకినాడ గాంధీపార్కులో గాంధీ విగ్రహానికి మాజీ మేయర్ సుంకర పావని ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. బాబుతో నేను అనే నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శించారు. ఆంధ్ర రాష్ట్రానికి బాబు చేసిన అభివృద్ధిపై కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్వతి, సత్య, గుజ్జు అనురాధ, ప్రసన్న, రిక్క లక్ష్మి, పెమ్మాడి సీత, టేకుమూడి అమల, రేలంగి వరలక్ష్మి, కనకం, దుర్గ, సత్యవతి, నిర్మల, రమణ, భ్రమరాంబ, కాసులమ్మ పాల్గొన్నారు. **కరప** మండలం గురజనాపల్లిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి పార్టీ శ్రేణులతో కలిసి బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి కరపత్రాలు పంచారు. చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్ చేయడమే కాక ఆయన ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుల్లిపల్లి శ్రీనివాస్, బుంగ సింహాద్రి, మట్ట ప్రకాష్ గౌడ్, గండి వెంకటేశ్వరరావు, పంపన కన్నారావు, పబ్బిడి చిన్నబాబు, కోట శ్రీను, కాకరపల్లి బుజ్జి, పులపకూర మహేష్, యలమంచిలి సుకుమార్, బొజ్జా భవాని సాంబశివరావు, యాసలపు కన్నా, నాగబాబు, ఊబ రాము, మేడిశెట్టి శివ పాల్గొన్నారు. **తాళ్లరేవు** మండలం పి.మల్లవరం, మూలపొలంలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. పోలేకుర్రులో తోటపేట, యాదవ కాలనీ, బిసి పేటలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి) మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మందాల గంగ సూర్యనారాయణ, దున్నా సుబ్రహ్మణ్యం, పాండురంగ, గౌతమ్, కాశీ, వేణుగోపాలరావు, సత్తికొండ, పితాని విష్ణు, సింహాచలం, చంటి, రోళ్ల చక్రవర్తి, మోర్త భైరవమూర్తి, జక్కల ప్రసాద్ బాబు, నిమ్మకాయల మూర్తి, రామకృష్ణ, చంద్రాల బుజ్జి, దున్నా సింహాద్రి, వెంటపల్లి ఉమామహేశ్వరి పాల్గొన్నారు. **పెద్దాపురం** మండలం కట్టమూరులో టిడిపి యువజన నాయకుడు నిమ్మకాయల రంగనాగ్ ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కె.వెంకటశ్రీనివాసరావు, ఎలిశెట్టి నాని, నూనె రామారావు, అరవింద కుమార్, మొయిళ్ల కృష్ణమూర్తి, చాగంటి గోపాలకృష్ణ, గుత్తుల సూర్యావతి, నంది ఉమామహేశ్వరి, మేడిది శ్రీనివాస్, ఏలేటి సుబ్బారావు, గుత్తుల శ్రీనివాస్, పెట్లు వీరభద్రరావు పాల్గొన్నారు.

తాళ్లరేవులో..

రాష్ట్రస్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - పెద్దాపురం

కాండ్రకోట జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ పోటీల్లో గంధం రాజేష్, సమ్మంగి లోకేష్‌కబడ్డీ పోటీలకు, జోకా చక్రరావు రన్నింగ్ పోటీకు ఎంపికయ్యారు. విద్యార్థులు, పిఇటి ఉమామహేశ్వరరావును హెచ్‌ఎం ఎం.సీతారామమూర్తి, జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, సర్పంచ్ మాకినీడి శ్రీనివాస్, ఉప సర్పంచ్ జోకా నానాజీ, ఎంపిటిసి జాగు వీరభద్రరావు, విద్యా కమిటీ చైర్మన్ వాడ్రేవు వీరబాబు అభినందించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఆదిత్య సిబ్బంది, విద్యార్థులు

ఆదిత్యలో 'అమృత కలశ' యాత్ర

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో శనివారం విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మేరీ మిట్టీ మేరీ దేశ్‌లో భాగంగా అమృత కలశ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవిశంకర్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, తమ ఇంటి వద్ద వివిధ ప్రదేశాల నుంచి మట్టిని సేకరించి కళాశాలకు తీసుకుని వచ్చారు. కళాశాల ఆవరణలో విద్యార్థులచే పంచ్ ప్రాణ్ ప్రతిజ్ఞ చేయించారు. ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.శృతి, ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవి శంకర్ కళాశాల అధ్యాపకులు బిఎన్‌బి.వైదేహి, ఎన్.దివ్య, కె.రామకృష్ణ, ఎస్.తిరుమల, టి.ప్రశాంతి పాల్గొన్నారు.

వల్లభ స్వామి ఆలయానికి రూ.4.27 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలోని శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ.3,65,120, అన్నదానం విరాళాల ద్వారా రూ.59,859, కేశఖండన ద్వారా రూ.2,720 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించామన్నారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ధర్మకర్తల మండలి చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ధర్మకర్తలు, ఎంపిటిసి కుంచే బుచ్చిరాజు, ఆలయ అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, రమేష్, సత్యనారాయణ, స్వచ్ఛంద సేవకులు అంజనీ కుమార్ మార్కండేయులు, గ్రామస్తులు సేవలందించారు.

ముసలమ్మ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని శృంగవరం మాజీ సర్పంచ్ లొండ ముసలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆమె కుటుంబాన్ని ప్రత్తిపాడు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరుపుల సత్య ప్రభ శనివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆమె వెంట బిసి సెల్ అధ్యక్షుడు పైల సాంబశివరావు, ఎంపిటిసి యామల సురేష్, పసగడుగుల రమణ, అల్లు నూకరాజు ఉన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

కాలువలో గల్లంతైన వ్యక్తి మరణం

ప్రజాశక్తి – గోపాలపురం

తాడిపూడి కాలువలో స్నానానికి దిగిన ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు గల్లంతై మృతి చెందాడు. మండలంలోని వెల్లచింతలగూడెం గ్రామానికి చెందిన జుత్తిగ పోసియ్య(30) స్నేహితులతో కలిసి గ్రామ శివారులో ఉన్న తాడిపూడి కాలువలో స్నానానికి దిగారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు మునిగిపోయిన పోసియ్య మృతి చెందాడు. స్థానికులు గాలింపు చేపట్టి వల సాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు. మృతునికి వివాహం కాలేదని తెలిసారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి – గండేపల్లి

రోడ్డు ప్రమాదంలో నాలుగు రోజుల క్రితం గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శనివారం వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని కె.నాయకంపల్లి గ్రామ సర్పంచ్ భర్త మలిరెడ్డి కాశీ విశ్వనాథం (56) గత నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న విశ్వనాథంకి కుక్క అడ్డు రావడంతో రోడ్డుపై పడిపోయారు. తలకు బలమైన గాయం కావడంతో కాకినాడ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్ఐ గణేష్ కుమార్ తెలిపారు. ఆయన మరణవార్తతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సర్పంచ్ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్‌లో భాగంగా తన భార్యను సర్పంచ్‌గా గెలిపించి, ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ వారికి కావలసిన వసతులను కల్పించిన మంచి నాయకుడిగా ప్రజల్లో మన్ననలు పొందారు. అయితే ఆకస్మాత్తుగా రోడ్డు ప్రమాదం సంభవించి ఆకస్మిక మృతిని ప్రజల జీర్ణించుకోలేకపోతున్నారు. మండలంలోని నాయకులు, అభిమానులు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

గీత కార్మికునికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి – తాళ్లరేవు

మండలం కోరంగి పంచాయతీ బొడ్డువాని లంక గ్రామానికి చెందిన గీత కార్మికుడు విత్తనాల రాంబాబు అగ్నిప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యాడు. కోరంగి పోలీసుల కథనం ప్రకారం... గ్రామంలో ఈత చెట్టుపై కళ్ళు గీసే ప్రయత్నంలో చెట్టుపై ఉన్న తేనెటీగలను చెదరకొట్టేందుకు చెట్టు కింద పొగ పెట్టాడు. నెత్తిపై ముసుగు వేసుకుని చెట్టు ఎక్కాడు. ఈ నేపథ్యంలోనే పొగ రాజుకుని మంటలు ఎగిసిపడడం దట్టమైన పొగ కమ్ముకోవడంతో చెట్టు పైనుంచి దిగలేని పరిస్థితిలో చెట్టు నుంచి కిందకు జారిపోయి మంటలో పడ్డాడు. ఈ ప్రమాదంలో అతను 80 శాతానికిపైగా కాలిపోయిందని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు.

జిల్లాలో పొలిటికల్ అటెన్షన్

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం ప్రతినిధి

టిడిపి అధినేత చంద్రబాబుకు జైలులో అస్వస్థతకు గురవటంతో పొలిటికల్ అటెన్షన్ నెలకొంది. చంద్రబాబు ఆరోగ్యంపై మూడ్రోజులుగా వస్తున్న కథనాలు ఆ పార్టీ శ్రేణులను, కుటుంబ సభ్యులను కలవరానికి గురి చేస్తున్నాయి. ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్ వ్యక్తమవుతున్నా ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోకపోవటం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. అయితే ఆరోగ్య పరిస్థితిపై రెండ్రోజులుగా ఉన్నతాధికారులు స్పష్టత ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ టిడిపి నేతలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తమ అధినేతను జైలులోనే అంతమొందించే కుట్ర జరుగుతోందని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ అధినేతను అక్రమంగా అరెస్టు చేశారంటూ చేస్తున్న ఆందోళనలో భాగంగా ఇటీవల నిర్వహించిన జైల్ భరో కార్యక్రమం వివాదాస్పదంగా మారింది. అనుమతులు లేవంటూ పోలీసులు అడ్డుకోవటం వంటి పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ యంత్రాంగం చంద్రబాబు ఆరోగ్యంగా ఉన్నారని అపోహలొద్దంటూ ప్రకటనలు చేయటం ఆ పార్టీ శ్రేణులను ఒకింత గందరగోళానికి గురిచేస్తోంది. చంద్రబాబు చర్మ సంబంధిత సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని స్పష్టంగా తెలుస్తోంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే తీవ్రత పెరిగే ప్రమాదం లేకపోలేదని వైద్యులు సైతం హెచ్చరిస్తున్నారు. అయితే తాము జైలు నిబంధనలకు లోబడి వసతులు కల్పించగలమని ఉన్నతాధికారులు చెబుతున్నారు. చంద్రబాబు వయసు, ఆరోగ్య పరిస్థితుల రీత్యా ప్రత్యేక వసతులు కల్పించాలని

కుటుంబ సభ్యులు, టిడిపి శ్రేణులు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఈ విజ్ఞప్తిపై ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

ఎలక్షన్ అటెన్షన్

తెలంగాణలో ఎన్నికలు నేపథ్యంలో జిల్లాలోనూ పొలిటికల్ అటెన్షన్ నెలకొంది. ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన విషయం విదితమే. రాష్ట్రంలోనూ వచ్చే ఏడాది ఎన్నికలు రాబోతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల స్వయంగా వెల్లడించారు. దీంతో అధికార పార్టీ ప్రజల్లోకి వెళ్లేందుకు కార్యచరణను ప్రకటించింది. టిడిపి యువనేత యువగళం పేరుతో పాదయాత్ర చేపట్టిన విషయం విదితమే. తమ పార్టీ అధినేత అరెస్టుతో ఆ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. ప్రస్తుతం తమ అధినేతను అక్రమంగా అరెస్టు చేశారంటూ ఆ పార్టీ శ్రేణులు బాబుతో నేను అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. మరో వైపు చంద్రబాబు సతీమణి యాత్ర చేపట్టనున్నారని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఇంకో వైపు అధికార యంత్రాంగం ఎన్నికల ప్రక్రియకు సంబంధిచిన కసరత్తును ప్రారంభించాయి. చక చకా జరుగుతున్న ఏర్పాట్లు ఎన్నికల ప్రకటన ఎప్పుడొచ్చినా సిద్ధమని తెలుస్తోంది. అయితే తెలంగాణలో కొన్ని స్థానాల్లో సెటిలర్స్ ఓట్లు ప్రభావితం చేయనున్నాయా? అంటే ఔననే సమాధానం విన్పిస్తోంది. జిల్లాలోని అత్యధిక మంది విద్యావంతులు హైద్రాబాద్‌లో స్థిర పడిన విషయం విదితమే. ఇటీవల చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో టిడిపి అభిమానులు కార్లలో ర్యాలీగా రాజమహేంద్రవరానికి చేరుకుని తమ సంఘీభావం తెలిపారు. తాజాగా చంద్రబాబుకు మద్దతుగా అక్కడ కార్యక్రమాలు సైతం చేపడుతున్నారు. చంద్రబాబు అరెస్టుపై ఒకొక్కటిగా అభిప్రాయం వ్యక్తం చేయడం సెటిలర్స్ ఓట్ల కోసమేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

విద్యుత్ భారాలపై కొనసాగుతున్న పోరాటాలు

విద్యుత్ భారాలపై వామపక్ష పార్టీలు చేపట్టిన ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇటీవల దశల వారీ ఉద్యమాన్ని ప్రకటించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ప్రజల భాగాస్వమ్యం పెరిగింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలత జగన్ ప్రభుత్వం గడిచిన నాలుగేళ్లలో ఎనిమిదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచింది. ఇప్పటికే నిత్యావసర సరుకులు, పన్నుల భారాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై విద్యుత్ భారాలు గోరుచుట్టుపై రోకలి పోటులా మారాయి. రెట్టింపు బిల్లులు రావటంతో వినియోగదారులు తలలు పట్టుకుంటున్నారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు సమరశీల పోరాటాలు నిర్వహించిన విషయం విదితమే. ఆ పోరాటాల ఫలితంగా రెండు దశాబ్దాల పాటు పాలక ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీల జోలికి పోలేదు. తాజాగా వైసిపి ప్రభుత్వం దశలవారీగా పెంచుతూ వెళ్లడం పలు విమర్శలకు దారి తీస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి విద్యుత్ ఛార్జీలపై విధానపరమైన నిర్ణయం తీసుకోకుంటే అధికారానికి దూరం కావటం ఖాయమనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

యానాం వార్తలు

డిప్యూటీ సర్వేయర్‌గా పాపారావు

ప్రజాశక్తి – యానాం

యానాం సర్వే విభాగం డిప్యూటీ సర్వేయర్‌గా బివి.పాపారావును నియమిస్తూ డైరెక్టరేట్ ఆఫ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ పి.సెంథిల్ కుమార్ ఆదేశాలు జారీచేశారు. ప్రస్తుతం యానాం సర్వే విభాగంలో ఫీల్డ్ సర్వేయర్గా విధులు నిర్వహిస్తున్న పాపారావుకు డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీ సిఫారసు మేరకు డిప్యూటీ సర్వేయర్ గా అడ్ హక్ బేసిస్ పై నియమించారు.

దేవీ నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి – యానాం

యానాం పరిధిలోని దేవీ నవరాత్రి మహోత్సవాలకు ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు పూర్తి చేశారు. పడవల రేవు వీధిలో ఉన్న లలితా దేవి, గోపాల్ నగర్, కనకాల పేట, మెట్టకూరు, దొమ్మేటి పేట, గిరియంపేట కుర్సంపేట, వెంకట్ నగర్ ప్రాంతాలలో ఆయా గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు. కనకాలపేట శ్రావణి దుర్గాదేవి ఆలయం వద్ద ఆదివారం ఉదయం 6. 56 నిమిషాలకు కోనంబట్ల శ్రీరామ చంద్ర మూర్తి శర్మ ఆధ్వర్యంలో పుగాకు లోవరాజు పద్మావతి దంపతులచే దుర్గాదేవి కలశ స్థాపన చేయనున్నారని ఆలయ కమిటీ ప్రెసిడెంట్ కనకాల కష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ హాజరుకానున్నారు.

బాల్ బాడ్మింటన్ పోటీలకు యానాం క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి – యానాం

జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు యానాం నుంచి ఏడుగురు క్రీడాకారులు ఎంపికైనట్టు యానాం బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ సెక్రటరీ కాపగంటి అనురాగ ఆదర్శ శేష సుమన్ తెలిపారు. ఈ నెల 15 నుంచి 19 వరకూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బిలాస్ పూర్‌లో నిర్వహించే 42వ సబ్ జూనియర్ నేషనల్ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలలో యానాం నుంచి బళ్లా ప్రవల్లిక, ఆలపాటి సంజన, గుర్రాల శ్రీ వల్లీ, కర్నీడి శివ సత్య కిషోర్, వాకపల్లి శశిధర్, పాలెపు యోనంత్, కట్టుంగి మనిదీప్ లు పుదుచ్చేరి రాష్ట్ర బాలుర మరియు బాలికల జట్టుకు ఎంపికయ్యారు. ఈ బృందానికి కోచ్‌గా బోట్టా శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు.ఎంపిక అయిన క్రీడాకారులకు సీనియర్ క్రీడాకారులు రాయపురెడ్డి విజయ్, క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు.

ఎస్ఐ అభ్యర్థుల తొలిరోజు పరీక్షలు ప్రశాంతం

ప్రజాశక్తి – ఏలూరు స్పోర్ట్స్

ఏలూరు రేంజ్ పరిధిలో ఎస్ఐ అభ్యర్థుల రాత పరీక్ష మొదటి రోజు శనివారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 4162 మంది అభ్యర్థులకుగాను ఉదయం పరీక్షకు 52 మంది, మధ్యాహ్నం పరీక్షకు 53 మంది గైర్హాజరయ్యారు. ఉదయం 8 గంటలకే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడం ప్రారంభించారు. ఉదయం 10 గంటలకు పరీక్ష ప్రారంభం సమయానికే ప్రతి అభ్యర్థినీ పోలీస్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. పరీక్షా కేంద్రాల వద్ద మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేసి మరీ తనిఖీలు నిర్వహించారు. హాల్ టిక్కెట్‌తోపాటు బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు. చేశారు. ఉదయం పరీక్ష 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ, రెండో పరీక్ష మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకూ నిర్వహించారు. డిఐజి జివిజి.అశోక్‌కుమార్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఏలూరు జిల్లా ఎస్‌పి డి.మేరీప్రశాంతి, కృష్ణా జిల్లా ఎస్‌పి జాషువా, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్‌పి శ్రీధర్, ఏలూరు అదనపు ఎస్‌పి ఎంజెవి.భాస్కరరావు బందోబస్తును పర్యవేక్షించారు.

'సంక్షేమ పథకాలను సహించని వర్మ'

ప్రజాశక్తి –యు.కొత్తపల్లి

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి మాజీ ఎంఎల్ఎ వర్మ సహించలేకపోతున్నారని పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు అన్నారు. మండలంలోని కొమరగిరిలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు వివిధ సమస్యలను ఎంఎల్ఎకు వివరించారు. సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని ఎంఎల్ఎ ప్రజలకు హామీ ఇచ్చారు..

ఎంఎల్ఎను నిలదీసిన సర్పంచ్ సత్యశ్రీ

గ్రామంలో గడపగడపకూ కార్యక్రమం తనకు సమాచారం ఇవ్వలేదని, ప్రజలకు తాను ఏమి సమాధానం చెప్పాలంటూ సర్పంచ్ సత్యశ్రీ ఎంఎల్ఎ దొరబాబును నిలదీశారు. గ్రామంలో జరుగుతున్న కార్యక్రమాన్ని నిలిపేందుకు సత్య శ్రీ ఉండగా,ఈలోగా వైసిపి నాయకులు సుదర్శన్,కారే శ్రీనివాసరావు వారిద్దరూ కలిసి సర్పంచికి నచ్చచెప్పే ప్రయోగాలు చేశారు. కానీ సర్పంచ్ కన్నీరు పెట్టుకుని గ్రామాల్లో ఇంకా సమస్యలు ఉన్నాయి మీఇష్టం సారంగా వచ్చి తిరిగేస్తే ఎలాగా నాకు కూడా సమాచారం ఇవ్వాలి కదా అని ఆమె నాయకులుపై మండిపడ్డారు. ఈ రోజు మీరు తిరిగి వెళ్తారు నేను గ్రామ సర్పంచ్ నీ రేపు ప్రజలు నన్ను అడుగుతారని ఆమె కన్నీరు మున్నీరుగా విలపించారు.

బొప్పాయి లోడు లారీ బోల్తా

ప్రజాశక్తి –జగ్గంపేట రూరల్, కిర్లంపూడి

కిర్లంపూడి మండలం 16వ జాతీయ రహదారిపై బొప్పాయి లోడు లారీ బోల్తా కొట్టింది. దీనికి సంబంధించి హైవే సిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం తెల్లవారు జామున ఏలూరు నుంచి బీహార్ వెళ్లున్న బొప్పాయి లోడుతో ఉన్న లారీ కిర్లంపూడి మండలం బూరుగుపూడి వద్దకు వచ్చేసరికి టైర్ ఫంక్చర్ అయ్యింది. దీంతో లారీ అదుపుతప్పి బోల్తా కొట్టడంతో బొప్పాయి కాయలు హైవేపై పడటంతో అరగంట సేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. హైవే సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియత్రించారు. అయితే ఎవ్వరికి ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. బొప్పాయి లోడు కాస్తా ఒక వైపుకు ఉండటంతో ఒరిగి బోల్తా కొట్టిందని డ్రైవర్ తెలిపాడు.

బోల్తా పడిన బొప్పాయి లోడు లారీ

కాలువ రెగ్యులేటర్ పనుల పరిశీలన

ప్రజాశక్తి – పెద్దాపురం

కాండ్రకోట గ్రామంలోని ఏలేరు కాలువ బెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులను శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ పనుల నిర్మాణానికి సంబంధించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దాపురం పర్యటన సందర్భంగా రూ.6 కోట్లు మంజూరు చేశారు. ఈ పనులకు సంబంధించి శనివారం జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్ ఈ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాకిడి శ్రీనివాస్, ఎంపిటిసి జాగు వీరభద్రరావు, ఉప సర్పంచ్ జోకా నానాజీ, గవరసాన రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య ఇసిఇ విభాగంలో గెస్ట్ లెక్చర్

ప్రజాశక్తి–గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఇసిఇ విభాగంలో 'బియాండ్ ది బేసిక్: అడ్వాన్స్ డిజిటల్ డిజైన్ యూజింగ్ వేరి లాగ్' అంశంపై శనివారం గెస్ట్ లెక్చర్ నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. బెంగళూరుకు చెందిన లాజిక్ ఫ్రూట్ టెక్నాలజీ, ఆర్‌టిఎల్ డిజైన్ ఇంజనీర్, ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ పూర్వ విద్యార్థి చింతలపూడి హేమంత్ లెక్చర్‌లో పాల్గొన్నారు. డీన్స్ జి.సురేష్, వి.సత్యనారాయణ, హెచ్ఒడిలు ఎన్. రాధ, కర్ణ విష్ణు వర్ధన్ రెడ్డి, కో ఆర్డినేటర్ ఎండి.తాజ్ మాట్లాడారు.

రామచంద్రపురం నదురు బాద మెయిన్ రోడ్డు దుస్థితి

గోతులమయంగా నదురుబాద రోడ్డు

ప్రజాశక్తి–రామచంద్రపురం

రామచంద్రపురం నుంచి నదురుబాద వెళ్లే మెయిన్ రోడ్ గత పదేళ్లుగా పూర్తిగా పాడై ఉంది. ఛిద్రమైన ఈ మెయిన్ రోడ్డుపై నడిచేందుకు కూడా వీలు లేకుండా రాళ్లు లేచిపోయి అధ్వాన్నంగా తయారైంది. రామచంద్రపురం నుంచి నుదురబాద మీదుగా వెదురుపాక చేరేందుకు ఈ రోడ్డును దగ్గర దారి కావడంతో ఎక్కువగా ఉపయోగించేవారు. ప్రస్తుతం ఈ రోడ్డు పాడైపోవడంతో రామచంద్రపురం పరిసర ప్రాంతాల వారు పసలపూడి మీదుగా వెదురుపాక వెళుతున్నారు. అయితే నదురుబాద వెళ్లే ప్రజలకు మాలపాడు వెళ్లే ప్రయాణికులకు ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వారికి ఇబ్బందులు తప్పడం లేదు. సుమారు 7 కిలోమీటర్లు పాడైన ఈ మెయిన్ రోడ్డు కొత్తూరు నుంచి నదురుబాద మీదుగా వెదురుపాక వెళ్లేందుకు దగ్గర దారి అయినప్పటికీ ఎవరో దీన్ని ఉపయోగించడం లేదు. ఇక వర్షం వస్తే ఈ రోడ్డుపై ప్రయాణించే వారికి అవస్థలు తప్పడంలేదు. పదేళ్లుగా పాడైపోయిన ఈ రోడ్డును పట్టించుకునే నాథుడే లేడని నదురుబాద,మాలపాడు వెదురుపాక గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రామచంద్రపురం–నదురుబాద రోడ్డు ఆధునికీకరించాలన్నారు. వెదురుపాక వెళ్లేందుకు దగ్గర కావడంతో పాటు రైతులకు ఈ రోడ్డు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

కాలువలో గుర్రపుడెక్క తొలగించాలి

ప్రజాశక్తి–మండపేట

తాపేశ్వరం లాకుల పరిధిలోని తాపేశ్వరం నుంచి అర్తమూరు మీదుగా వెళ్లే రాయవరం మండలంలోని వెదురుపాక వరకు వెళ్లే ప్రధాన పంటకాలలో గుర్రపు డెక్క, తూటి కాడ విపరీతంగా పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో సాగునీటికి అవరోధం కలుగుతుందని రైతులు అంటున్నారు. గుర్రపు డెక్క, తూటి కాడ విపరీతంగా పెరిగిపోవడంతో సాగునీరు సక్రమంగా ప్రవహించడం లేదు. మరి కొద్ది రోజుల్లో పంట చేతికి రానున్న నేపథ్యంలో వరి పంటకు నీటి అవసరం ఎంతైనా ఉంటుందని నిరంతరాయంగా నీరు ప్రవహించే విధంగా అధికారులు చర్యలు చేపట్టి గుర్రపు డెక్క తొలగించాలని రైతులు కోరుతున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ఫొటో, వీడియోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి–ఉప్పలగుప్తం

వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న గ్రామీణ ఫొటో, వీడియో గ్రాఫర్‌ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కషి చేయాలని లూయిస్ ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. గొల్లవిల్లిలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాల సంక్షేమానికి కషి చేస్తున్నట్టుగానే తమ వత్తిని కూడా గుర్తించి తగు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి జానా భవాని శంకర్, బొక్కా పుల్లంశెట్టి,జంగా రవికుమార్, దేవదాసు రాజేష్ కుమార్,అంబటి వెంకటేశ్వరరావు, చోడిశెట్టి ఆదినారాయణ, ముంగండ సత్తిబాబు, మోసుగంటి ప్రసాద్,దోనిపాటి రాంబాబు, పోలినాటి భీమేశ్వరరావు, అంబటి నరేష్, కొంకి అరవింద్,సూదా వెంకటరత్నం, డి.నాగరాజు, పిల్లే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగాలి

ప్రజాశక్తి–అమలాపురం రూరల్

ప్రతి ఒక్కరూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగాలని ఉపాధ్యాయులు ఉప్పె సత్యనారాయణ మూర్తి అన్నారు. అమలాపురం మండలం సాకుర్రు పంచాయితీ పరిధిలో బుద్ధానగర్ ఎం ఎస్ ఎన్ కాలనీలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ఉప్పె సత్యనారాయణమూర్తి సౌజన్యంతో సమకూర్చిన చీరలను సర్పంచ్ గుత్తుల చిరంజీవిరావు, మాజీ సర్పంచ్ ములపర్తి సత్యనారాయణ చేతుల మీదుగా శనివారం పేద మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాలతో కుల మతాలకు అతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పేద విద్యార్థులు విద్యపై ఆసక్తి చూపి అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఇచ్చిన ఫలాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సర్పంచ్ చిరంజీవిరావు, మాజీ సర్పంచ్ సత్యనారాయణలు మాట్లాడుతూ నిరుపేదవారికి అండగా ఉంటూ సేవా దక్పథంతో ముందుకు దూసుకుపోతున్న మాస్టర్ సత్యనారాయణమూర్తి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. సత్యనారాయణమూర్తి ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ, రాష్ట్ర మెరిటోరియాస్, జాతీయ మహాత్మా గాంధీ ఫిలోత్రోఫిక్ పురస్కారాలను కైవసం చేసుకున్నారని అన్నారు. అనంతరం గ్రామస్తులు దుశ్శాలువాతో సత్యనారాయణమూర్తి మాస్టర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ములపర్తి సంపదరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు అందజేస్తున్న సత్యనారాయణమూర్తి

పడమర ఖండ్రికలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి–కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండలంలోని పడమర ఖండ్రిక గ్రామ సచివాలయం లో శనివారం గ్రామ సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన వైద్య శిబిరంలో పలువురు వైద్య నిపుణులు రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహి ంచి పౌష్టికాహారం కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి, తహశీల్దార్ కె.సూర్యారావు, పలు శాఖల అధికారులు, వైసిపి నాయకులు, వైద్యాధికారులు డాక్టర్ పిఎన్ఎస్ డి.రత్నకుమారి, ఎన్ కరుణేంద్ర కుమారి, కె.రమ్య లక్ష్మి, వి.కృష్ణలోకేష్, ఎఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు

దస్తావేజులు పడిపోయినవి

నా క్లయింటు సామర్లకోట మండలం, జి.మేడపాడు గ్రామ కాపురస్తులు అయిన **నున్న నారయ్య గారి కుమారుడు నున్న గంగయ్య** గారు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం జి.మేడపాడు గ్రామంకు చెందిన **ఎస్.నెం. 475, డాక్యుమెంటు నెం. 1786/1978** గా గల ఒరిజినల్ దస్తావేజు జిరాక్సు నిమిత్తం ది.09-10-2023వ తేదీన ఆర్.బి.పట్నం గ్రామం నుండి బయలు దేరి పెద్దాపురం పట్టణం మెయిన్ రోడ్డులో జిరాక్సు నిమిత్తం వెళ్ళగా నా క్లయింటు ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది. దీని నిమిత్తం పెద్దాపురం పోలీసు వారికి కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. పైన తెలిపిన డాక్యుమెంటు ఒరిజినల్ ఎవరికైనా దొరికిన ఎడల పెద్దాపురం పోలీసు వారికి గాని ఈ క్రింది తెలిపిన అడ్రసుకు గాని తెలియపరచవలెను.

గుణ్ణం రవికుమార్
అడ్వకేట్, మెయిన్ రోడ్, సామర్లకోట.
సెల్: 96768 04050

పరామర్శిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

మృతుల కుటుంబాల సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి–మండపేట

మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు శనివారం పరామర్శించారు. పట్టణంలోని 15,17 వార్డులకు చెందిన కొత్తపల్లి రాఘవ, రామకృష్ణ పంతులు, మండలంలోని మారేడుబాక గ్రామంలో కురుపూడి నాగేశ్వరరావుల కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట పసలపూడి శ్రీనివాసరావు, రాయుడు గంగరాజు, పాలచర్ల వెంకన్నబాబు, పాలచర్ల శిరీష్, తదితర్లు ఉన్నారు.

క్రైస్తవ సంక్షేమ బోర్డు ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి–ఆత్రేయపురం

క్రైస్తవ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆంధ్ర రాష్ట్ర క్రైస్తవ సంఘాల అధ్యక్షుడు మండలంలో ర్యాలీ గ్రామానికి చెందిన పియస్.రెడ్డి జయపాల్ సిఎం జగన్‌ను కలిసి విన్నవించారు. శనివారం సిఎం కార్యాలయంలో క్రైస్తవ నాయకుల సమావేశము జరిగింది. ఈ సమావేశంలో జయపాల్ 13 అంశాలను సిఎం దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ టిక్కెట్లు కేటాయించంలో ఎంపీ, ఎంఎల్ఎ, ఎంఎల్‌సి ఎన్నికల్లో క్రైస్తవ వర్గానికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం క్రైస్తవ సంఘ అవసరాల మేరకు అన్ని మండలాల్లో శ్మశాన వాటికల కోసం భూమిని కేటాయి ంచడం క్రైస్తవ మంది రాలకు గుర్తింపు, నూతన మందిర నిర్మాణాలకు పారదర్శక సూచ నలు తది తర అంశాలను సిఎంకు విన్నవిం చారు.

కార్యక్రమంలో పాల్గొన్న సాయిరామ్ విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు, యాజమాన్యం

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి–ఐ.పోలవరం

విద్యార్థులను నైపుణ్యాలను పెంపొందించుకుని ఉనత్న స్థానాలకు చేరుకోవాలని సాయిరామ్ విద్యానికేతన్ కరస్పాండెంట్ సలాది శ్రీనివాసరావు అన్నారు. గుత్తెనదీవి సాయిరామ్ విద్యానికేతన్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫెరెన్స్–1 శనివారం నిర్వహించారు. ఇంటర్నేషనల్ కరిక్యులం ద్వారా లీడ్ స్కూల్ ఆధ్వర్యంలో స్టూడెంట్ లెడ్ కాన్ఫెరెన్స్‌కు సంబంధించి 100 మంది విద్యార్థిని, విద్యార్థులు నేర్చుకొన్న విషయాలను సెమినార్ ద్వారా తల్లిదండ్రులకు, తోటి విద్యార్థులకు అవగాహన కల్పించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇలా చేయడం ద్వారా విద్యార్థిలో అంతర్గతంగా దాగిఉన్న ఆలోచనతో కూడిన నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి అవకాశం ఉంటుందన్నారు. సెమినార్స్ లో విద్యార్థులకు చెప్పిన ముఖ్యమైన11 అంశాలను వివరించారు. అనంతరం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో లీడ్ స్కూల్ అకాడమిక్ ఎక్స్ లెన్స్ మేనేజర్ లక్ష్మణ్ వారణాసి, ఉదయ్ మాట్లాడుతూ లీడ్ స్కూల్ లో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో పాఠ్యాంశాలు ఉంటాయన్నారు. దీనివల్ల భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి మంచి జాబ్ సంపాదించడానికి ఈ ప్రోగ్రామ్స్ డిజైనింగ్ ఉంటుందన్నారు. అన్ని క్లాస్ రూమ్స్‌లో స్మార్ట్ టీవీ, ట్యాబ్‌తో అనుసంధానం చేయబడి విద్యాబోధన ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాగాపు సీతారత్నం, ఉపాధ్యాయులు నాటి ధనరాజు, బొమ్మిడి నాగేంద్ర వర్మ, జనిపెల్ల వెంకటేష్, మెల్లం సూర్యనారాయణ పాల్గొన్నారు.

మహారాజశ్రీ 5వ అడిషినల్ జిల్లా జడ్జి వారి కోర్టు:: రాజమహేంద్రవరం

F.D.P.No. 4/2023
in O.S.No. 131/2015

Between:

Borra Nagamani, W/o. Ganga Raju, Hindu, Aged 67, Stridhana, R/o. D.No. G-2, Jetty Delux Apartments, D.No. 75-6-21/1, Prakash Nagar, Rajahmundry.
...Petitioner

AND

1) Borra Durga Bhavani, W/o. Late Naga Raju, Hindu, Age 45, 10th Ward, D.No. 21-1-12, Tummalava, Rajahmundry.
2) Borra Mohan Sai Siva Ram, S/o. Late Naga Raju, Hindu, Age 20, 10th Ward, D.No. 21-1-12, Tummalava, Rajahmundry.
3) Borra Karthikeya, S/o. Late Naga Raju, Hindu, Age 17, 10th Ward, D.No. 21-1-12, Tummalava, Rajahmundry.
...1,2,3 Respondents

పై నెంబరు పిటీషనులో 1,2,3 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయుచున్నారు. కావున **ది.20-10-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై పిటీషనులో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు పిటీషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి, 14-10-23.
ఎం.శివప్రసాద్
అడ్వకేట్, రాజమండ్రి.
సెల్: 94411 22233

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P.No. 113/2023

బిట్వీన్:

నందికి విజయభాస్కర్ **...పిటీషనరు**

మరియు

నందికి (పెయ్యల) నాగరత్నం **...రెస్పాండెంటు**

టు: నందికి (పెయ్యల) నాగరత్నం, భర్త: నందికి విజయ భాస్కర్, గృహిణి, హిందూ, వయస్సు 40 సం॥లు, జగ్గయ్య చెరువు కాలనీ, పిఠాపురం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు గల పిటీషనులో పైన తెలుపబడిన కోర్టులో మీరు రెస్పాండెంటు అయి ఉన్నారు. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలుపబడినది ఏమనగా పైన తెలుపబడిన కోర్టు వారు మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపిననూ మీరు బుద్ధిపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున **ది.18-10-2023వ తేదీన పై కేసులో మీకు వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు ప్రత్యక్షంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి మీకు ఏవిధమైన ఆక్షేపణలు ఉన్నా తెలుపగలరు.** లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ప్రచురించడమైనది)

వాయిదా తేది: 18-10-2023

గుదిమెళ్ళ శ్రీభాస్కరాచార్యులు
అడ్వకేట్, పిఠాపురం.
సెల్: 81216 78123